617018601

# ప్రబోధిని

బహుళ విద్యలయ్యె వాంఛలు మితిమీరె
పలుకులందు హీరో పనికి జీరో
తెలివి తేటలెన్ని కలిగి లాభమేమి
కొంచెమైన ఆచరించరయ్య
నేటి విద్యలు తెలివి తేటలను బెంచు
కొంచెమైన గుణము పెంచబోదు
గుణము లేని విద్య గుంటి లేని విద్యయు
ఇంతకన్నను వేరేమి యెరుక పరతు.
దేవుడెక్కడంచు దేవులాడెదరేల
హృదయమందు కలడు ఈశ్వరుండు
ఇచ్చుకొనుము సేవ పుచ్చుకొనుము ప్రేమ
ఇందె దైవ తత్త్వమె యుగ పరతు.

విద్యార్థినులారా! అధ్యాపకులారా! విద్యాభిమానులారా! విద్యాపోషకులారా!

శాస్త్ర విజ్ఞానము అభివృద్ధినొందు కొలది మానవుడు తన ప్రభువైన భగవంతుని విస్మరిస్తూ వున్నాడు. నేటి పరిశోధనా విచారములందు మానవతత్త్వమును మరచి తత్త్వశాస్త్రమునే లక్ష్యము నందుంచుకొని పవిత్రమైన దివ్యత్వమును విస్మరించుటము విద్యయొక్క వికార మార్గము. మానవుని దయామయునిగా చేయునట్టిదే విద్యయను సత్యాన్ని విస్మరించి, స్వార్థము, స్వప్రయోజనములందే జీవితమును అంకితము గావించి పవిత్రమైన మానవత్వమును నిరుపయోగపరచుకోటము సరైన కర్తవ్యము కాదు. ఈనాడు చంద్రమండలము చేరటము గొప్ప విజయమే. కాని యీ విశాల విశ్వమునందలి, చరాచర ప్రపంచమందలి చిత్ర విచిత్రములు చూచినప్పుడు యిది బుద్ధికి అతీతమైనదిగా మనకు గోచరిస్తుంది. ఈ దృష్టితో చూచినప్పుడు యీ చంద్రమండలమును చేరటమనే విషయము సముద్రములోని కాకిరెట్ట వంటిదే కదా. కనుక మానవత్వములోని దివ్యత్వాన్ని గుర్తించలేని విద్యలు విద్యలు కానేరవు. నిస్వార్థము, వినయము, నిరాడంబరము విద్యయొక్క ప్రధాన లక్షణములు. ఇట్టి పరిస్థితులయందు లోకమును యనేక విధములుగా పరిశీలన జరపటానికి ప్రయత్నించుచున్నారు విజ్ఞులు. ఎన్ని విధముల పరిశోధ

నలు సలిపినప్పటికిని యింకనూ తెలుసుకోవలసినది వున్నదనే సత్యాన్ని పరిశోధనలేస్పష్టపరచుచున్నవి. పరిశీలనలేని పరిశోధనవలన మానవత్వమునందు అహంకారము అభివృద్ధియగుచున్నది. ఈ అహంకారము యేనాడు నిర్మూలమవుతుందో ఆనాడే మానవత్వము దివ్యత్వాన్ని అందుకుంటుంది.

ఈనాడు వృక్షములు, పక్షులు, పశువులు నిస్వార్థమైన హృదయముతో మానవునికి ఎన్నియో విధముల సహాయము సలుపుతున్నవి. మానవుడు స్వార్థపరుడై తనజాతికి, తనతల్లి తండ్రులకు, తనగురువునకు, కడపటికి దైవమునకు ద్రోహముగావించుటకు ఏ మాత్రమును వెనుకంజ వేయుటయు లేదు. సత్యము, ధర్మము, శాంతి ప్రేమను ప్రదర్శించుచున్నాడు గాని వానిని దర్శించటంగాని, ఆచరించటంగాని శూన్యంగావున్నది. ఎంత కల్గినా పొట్టకే, ఎన్ని దినములు బ్రతికినా కాటికే అనే సత్యాన్ని గుర్తించుకోలేక పోతున్నాడు మానవుడు. ఇతరులు తనను గౌరవించవలెనని ఎల్లవేళలా కృషి చేస్తున్నాడు. తాను యితరులను గౌరవించుటకే మాత్రము ముందుకురావటం లేదు. దీనికి మూలకారణం యేమిటి? అజ్ఞానమే. అజ్ఞానమనేది మానవుని ఆవరించి అన్యాయ, అక్రమ, అనాచార, అసత్యములలో ప్రవేశపెట్టి దివ్యమైన మానవత్వమును మరుగుపరచుచున్నది. ఈ అజ్ఞానము నిర్మూలమైననాడు ప్రజ్ఞాన జ్యోతులు వికసిస్తాయి. ఈ ప్రజ్ఞానమనే సూర్యతేజము ఆవరించియున్న అజ్ఞానపు మంచును తొలగిస్తుంది. కనుక మానవుడు యీ అహంకారమును, అజ్ఞానమును అవిద్యను దూరము గావించుకొని నిజవిద్యయైన ఆత్మవిద్యను అభ్యసించి నిజమానవుని గా రూపొందాలని విజ్ఞానము ప్రబోధిస్తున్నది.

విజ్ఞానమనగా కేవలము శాస్త్రసాంకేతిక విద్యల నభివృద్ధి పరచుకొనుట కానేరదు. మానవుని నిజమానవుని గా తీర్చిదిద్దాలి. అదే యీ విజ్ఞానమునందున్న విశిష్టత. ఈ విశిష్టమైన తత్వమును విస్మరించి, అరిష్టమైన భావములలో ప్రవేశించి, దురహంకారములలో తాను మునిగి తన స్వరూపమునే తాను విస్మరిస్తున్నాడు. ఇది విద్యను సరైన విలువ కానేరదు. విద్యయొక్క లక్ష్యము కూడను కానేరదు. కేవలము విజ్ఞానాన్ని బోధించటమే విద్యయొక్క లక్ష్యము కారాదు. హృదయ విశాలతను, పవిత్రతను, నిర్మలత్వమును ప్రబోధించాలి. పవిత్రత త్యాగశీలము విద్యయొక్క ప్రధాన లక్షణములు. ఈ త్యాగశీలమే లేకుండిన మానవత్వము నిర్మూలమవుతుంది. ఇందుకు ప్రేమ ఆధారము. ప్రేమ ఎక్కడవుంది. మన హృదయమునందే వున్నది. ఇట్టి హృదయమునందున్న ప్రేమను ప్రతి మానవుడు అభివృద్ధి పరచుకొని, తద్వారా తన కుటుంబమును ప్రేమతో నింపి, కుటుంబము ద్వారా సమాజమును, సమాజము ద్వారా గ్రామమును, గ్రామము ద్వారా రాష్ట్రమును, రాష్ట్రము ద్వారా దేశమును

దేశము ద్వారా విశ్వమును అభివృద్ధి పరచే ప్రయత్నమును పూనుకోటమే యీనాటి ప్రధాన కర్తవ్యము. లోకమంతయు యనేక విధములైన అశాంతులతో కృంగి కుళ్లిపోతున్నయీ సమయమునందు ప్రతి విద్యార్థి కూడను సేవయందు పాల్గొని, ప్రేమతత్వమును పెంచుకొని, దివ్యత్వాన్ని అభివృద్ధి పరచుకొని దైవత్వంతో సేవలు ఆచరించటం ప్రధాన కర్తవ్యము 'ఈశావాస్యమిదం సర్వమ్' సర్వులయందును దైవత్వము వున్నదనే సత్యాన్ని గుర్తించటం అత్యవసరము. స్వార్థమనేది మానవుని పెను భూతముగా మార్చివేయుచున్నది. స్వార్థము ఎంతకాలమైననూ మానవునికి అపకారియగాని ఉపకారి కానేరదు. 'నేను' అనే స్వార్థమునుండి 'మనము' అనే సమిష్టితత్వాన్ని చేరటమే యీ విద్యయొక్క కర్తవ్యము. విద్య విశాలమైనట్టిది. పవిత్రమైనది. సత్యశీలమైనట్టిది. ఇట్టి విద్యను అవిద్యగా రూపొందింపజేసుకొని స్వార్థము స్వప్రయోజనాల నిమిత్తమై దానిని వుపయోగపెట్టి ఏదో ధనమును సంపాదించుటలోనే గుణము అభివృద్ధి అవుతుందని భావిస్తున్నారు. ఇది చాలా పొరపాటు. భగవత్తత్వమును కేవలం విచారణ ద్వారా తెలుసుకోవచ్చుననీ, మానవుని విద్య, బుద్ధి, విజ్ఞానముల చేత దానిని గుర్తించటానికి వీలవుతుందని భావిస్తున్నారు. ఇది అసాధ్యము. సముద్రమును కొలువవచ్చును. దివ్యమైన ప్రేమతత్వాన్ని బుద్ధితోగాని, విద్యతోగాని విజ్ఞానముతోగాని కొలుచుటకు సాధ్యము కాదు. ఇట్టి పవిత్రమైన భగవత్తత్వము ప్రమాణామునకు అతీతమైనది. శ్రుతి దానికి ప్రమాణము. దేనికి ప్రమాణము. ఒక రూపమునకు నామమునకే ప్రమాణము. నిర్గుణం, నిరంజనం, సనాతనం, నికేతనం, నిత్యశుద్ధబుద్ధ ముక్త నిర్మల స్వరూపమైన ఆత్మతత్వమునకు ప్రమాణము అనవసరము. ప్రమాణమునకు అతీతమైనదియిది. ఇలాంటి దివ్యత్వమైన తత్వాన్ని ప్రతి మానవుడు తన హృదయమునందు అభివృద్ధి పరచుకొని, అంత దృష్టిని పెంచుకొని తనలోని సర్వశక్తిని ఆవిర్భవింపజేసుకొని సమాజమునకు ఉపకారిగా రూపొందాలి. ఆవిధముగా రూపొందినప్పుడే నిజమైన మానవత్వాన్ని మనము ప్రకటితము గావించుకొనిన వారమవుతాము. మన చదువుల వలనగాని, వ్యక్తిత్వము వలనగాని, మన శక్తి సామర్థ్యముల వలనగాని, మన తెలివితేటల వలనగాని సమాజమునకు మనము వుపయోగకారులుగా వుంటుండాలి. సమాజము లేక మనము క్షణమైన వుండుటకు వీలుకాదు. సమాజమును విసర్జించి మానవుడు జీవించలేడు. సమాజమునందే పుట్టి, సమాజమునందే పెరిగి, దానియందే అంత్యమవుతున్న మానవత్వానికి సమాజమును వేరుగావించే అధికారము లేదు. కనుకనే సమాజముతోపాటు మనయొక్క మానవత్వాన్ని సార్థకము గావించుకోవాలి. పాలలో పాలు, నీటిలో నీరు చేరినట్లుగా వ్యక్తిత్వాన్ని అభివృద్ధిపరచుకొని దానితో యేకం కావాలి.

517018604

వ్యక్తి అనగా యేమిటి? కేవలము ఆకారము ధరించిన మానవుని వ్యక్తి అనుటకు వీలుకాదు. సత్యమును, గమ్యమును గుర్తింపజేసేది వ్యక్తిత్వము. మానవుని యందు అవ్యక్తమై, గూఢముగానున్న దివ్యత్వాన్ని ఏ వ్యక్తి ప్రకటితముగావించునో అతడే నిజమైన వ్యక్తి అని సార్థకనామము పొందాడు. అలాంటి వ్యక్తిత్వాన్ని ప్రతి మానవుడు సార్థకముగావించుకోవాలి. ఈ వ్యక్తిత్వమును పౌరుషము అన్నారు. దీనినే personality అన్నారు. ఈ Persona అనే తత్వాన్ని మనము చక్కగా గుర్తించుకోవాలి. దైవాంశ తత్వమే యీ Persona అనేది. రోమన్ భాషలో ప్రతి మానవుని యందును యీ దివ్యత్వము ఒక అంశరూపము ధరించి వున్నదనే సత్యాన్ని నిరూపించే నిమిత్తము యీ పదమునే persona అని పిలుస్తూ వచ్చారు. ఆ దివ్యత్వము అందరి యందు వుంటున్నది. అలాంటి దివ్యత్వాన్ని మనం గుర్తించుకోవాలి.

మానవుడు కేవలము తిండి నిద్రాదులతోనే కాలమును వ్యర్థము గావించుచున్నప్పుడు మానవత్వాన్ని సార్థకముగావించుకొనేది ఎప్పుడు? చదువులు చదివినందుకు కేవలము ఉద్యోగములు చేయుటం మాత్రమే గాదు. నిజముగా వ్యక్తిత్వమును పెంపొందించుకోవాలి. తనకాళ్ళపై తాను నిలచే స్వశక్తిని సంపాదించుకోవాలి. దేశక్షేమమునకై తన రక్తాన్ని బలమును, తన సర్వస్వాన్ని త్యాగము చేసి, దేశమునకు తగిన రక్షణను కల్పించుటకు సంసిద్ధులుగా వుండాలి. అదే నిజమైన విద్య. ఆధ్యాత్మిక విద్య. ఈ ఆధ్యాత్మిక విద్య త్యాగమునకు, యోగమునకు, కర్మలకు ప్రధానమైన ఆదర్శమును నిరూపిస్తుంది.

మనిషికి ఒక లక్ష్యం వుంటుండాలి. కాని దానిని విలక్ష్యం చేస్తున్నాడు మానవుడు. లక్ష్యం అంటే యేమిటి? తన తత్వమును తాను గుర్తించుకోటం. ఇది నా చేయి, యిది నా కాలు అంటున్నాము. మరి నేనెవరు అనే సత్యాన్ని గుర్తించుకోలేనప్పుడు ప్రయోజనమేమిటి? చిన్న చిన్న మాటలతోనే యిలాంటి సత్యాన్ని మనము చక్కగా గుర్తించుకోటానికి ప్రయత్నించాలి. ఈనాడు విజ్ఞానశాస్త్రము విరివిగా పెరిగింది. దీనిలో యనేక రహస్యములు పరిశోధనల ద్వారా తెలుసుకొన్నట్టి విజ్ఞులు భారతదేశమునందే కాక యావద్విశ్వము నందును కొన్ని వేలమంది వుంటున్నారు. కాని కట్టకడపటికి దీనివలన ఆశించినట్టిది, సాధించినట్టిది ఏమిటి అని విచారిస్తే కేవలము దేశమునకు అపకారమే గాని ఉపకారము కాదు. ఈనాటి విజ్ఞానశాస్త్రము ఎంత ఉపకారము చేస్తున్నదో అంతకు రెట్టింపుగా అపకారము చేస్తున్నది. కాని దీనిని వినియోగించుకునే విధానములోనే వుంటుంది మానవత్వపు వివేకం. వివేకము లేని విజ్ఞానము, విచక్షణ లేని పాండిత్యము మాధుర్యము లేని సంగీతము, కృతజ్ఞత లేని స్నేహము, విశ్వాసము లేని సమాజము ప్రజల మన్ననలను అందుకోలేదు. కనుకనే మానవుడు వివేకముతో కూడిన విజ్ఞానమును అందుకోవాలి.

విజ్ఞానము మనము యీనాడు ఆర్జించుచున్నామేగాని దానిని వినియోగించుకునే విధానములో వివేకమును శూన్యం చేసుకుంటున్నాము. వివేకము లేని విజ్ఞానము నిరుపయోగము. కనుకనే వివేకముతో పాటు విజ్ఞానమును, విజ్ఞానముతో బాటు విచక్షణాను, విచక్షణతో పాటు సామాజిక తృప్తిని, సామాజిక తృప్తితో పాటు వినయవిధేయతలను అభివృద్ధి పరచుకోవాలి.

విద్యయొసగును వినయంబు
వినయమున కల్గు పాత్రత
పాత్రత వలన ధనము ధనము వలన ధర్మంబు
దానివలన ఐహికాముష్మికము నందు నరుడు.

విద్య వివేకముతో కూడినదేగాని వాంఛలతో కూడినది కాదు. మన వాంఛలు ఆకాశమునంటుకొనిపోవుచున్నవి. ఈ వాంఛలను మనము యేనాడు కొంతవరకు తగ్గించుకొందుమో ఆనాడే మానవత్వము ప్రకటితమవుతుంది. వికసిస్తుంది. ప్రకాశిస్తుంది. The proper study of mankind is man. ఈనాటి మానవత్వమెట్టిదనిన మనసులో ఒకటి, మాటలలో మరొకటి, చేతలలో యింకొకటి. ఇది నిజమైన మానవత్వం కాదు. ఇది వానరత్వము. కనుక మనసులోనిది మాటలో, మాటలోనిది క్రియలో మనము చక్కగా ఆచరించినప్పుడే యిది సరైన మానవత్వంగా రూపొందుతుంది. కాని యీనాటి విద్యలలో కేవలం డిగ్రీలనందుకొనుటయే ప్రధానము కాదు. ఈనాటి మానవుడు ఎన్ని విధములుగానో విజ్ఞానాన్ని సాధిస్తూ వచ్చిడు. సాంకేతిక విజ్ఞానములోపల యనేక సిద్ధాంతములను సాధించాడు. పదార్థవిజ్ఞానంలోపల యనేక విషయాలను తెలుసుకున్నాడు. పరిశోధనలు చేసి యనేక విధములైన సత్యములను గుర్తిస్తూ వచ్చాడు. కాని మానవత్వములోని విలువను ఎంతవరకు తాను సంపాదించాడు. ఎన్ని తాను పోషించుకున్నాడు. ఎన్ని గుణములను తాను ప్రకటింప చేస్తున్నాడు? ఎంతవరకు ఆచరిస్తున్నాడు? ఈ విషయాన్ని విచారించుకుంటే యిమాత్రము కన్పించుటలేదు. మానవత్వాన్ని అభివృద్ధి పరచుకోవాలి.

సత్యధర్మశాంతిప్రేమలను యేరీతిగా మనము ఆచరించటానికి వీలవుతుంది. ప్రేమను లక్ష్యమునందుంచుకోవాలి. అట్లు ఆచరించినప్పుడు అదియే మనకు ధర్మస్వరూపమవుతుంది. తలంపులలో నింపుకొని విచారించినప్పుడు అదియే సత్యముగా రూపొందుతుంది. ఈ ప్రేమభావములతో నింపుకొని ఆచరించినప్పుడు అది శాంతమనే స్వరూపాన్ని ధరిస్తుంది. ప్రేమను అర్థము చేసుకున్నప్పుడు అది అహింసగా రూపొందుతుంది. అన్నింటియందు ప్రేమ అంతఃప్రవాహముగా వుంటుండాది. ఈ అంతర్వాహినియైన ప్రేమ

6170186O6

ర్తించుకొనలేని వ్యక్తిత్వంలోని స్వార్థము మానవుని యనేక విధములుగా కృంగ
. స్వార్థము యేనాడు త్యాగము చేయుదుమో ఆనాడే పరార్థము అర్థమవుతుంద
గుర్తించుకోవాలి. స్వార్థము వుండినంత వరకు, అహంకారము వుండినంతవరకు
మునెంతమాత్రము గుర్తించుకొనలేరు. అహంకారముతో సాధించగలిగేదేం
. అవమానము. అగౌరవము. ఇక అన్యము సాధించటానికి సాధ్యము కాదు. కనుక
ము మానవత్వానికొక పెనుభూతము. ఈ అహంకారాన్ని నిర్మూలం చేయాలి. నిరా
ముతో జీవించటానికి ప్రయత్నించాలి. సమాజసేవలో పాల్గొనాలి.

కంటికి కన్పించనట్టిది, చరిత్రలో మరుగు కానట్టిది, సృష్టిలో పెరుగ
. శయములో అరుగనట్టిది ఏ పరమసత్యమైతే వున్నదో ఆ సత్యము యొక్క రూప
భారతీయ సంస్కృతి. ఈ భారతీయ సంస్కృతియందు అంతర్భావమే సనాతన ధర్మ
ంటి సనాతనమైన భారతీయ సంస్కృతియందు విశ్వాసము లేకపోవటం చేతనే మానవు
మార్గమునందు జీవితమును వ్యర్థముగా వించుచుంటున్నాడు. మానవుడు ఆకారుడు
. నిరాకారుడు కారాదు. తన వికారములన్ని విద్య వలన దూరము కావాలి. అదే నిజమైన
. దొంగలు తరలించుకొనేది కాదు. అగ్నిచే కాల్చబడునది కాదు. రాజులు అపహరించే
. ంకే విధముగను శిథిలమయ్యేది కాదు. ఏ దేశము పోయినా, ఏ స్థానము చేరినా, ఎక్కడ
ద్యమనలను ఒక పవిత్ర మిత్రుని వలె సంరక్షిస్తూ వుంటుంది. అలాంటిది నిజమైన
ంటి విద్యను మనమునేర్వాలి. అలాంటి విద్యను మనం సంపాదించాలి. గ్రంథపఠన
ద్యయని భావించుకోటం కేవలం పెర్రితనము. పదములకు అర్థము చెప్పినంత
న విద్యయని మనం భావించుకోటం ఒక బలహీనత. ఏ మానవుడు హృదయ కవాటాన్ని
టకు ప్రయత్నించునో అప్పుడే యీ మానవత్వము ప్రకాశిస్తుంది. అది నిరంతరము
ట్టిది.

కాని యీనాటి మానవుడు విద్య అధికము కావటం చేతను, వివేకము
వటం చేతను, విజ్ఞానము చేత పేరుప్రతిష్టలు పొందటం చేత అహంకారము యనేక
ంగా పెంచుకొని అరణ్యములోని మృగముల కంటె హీనముగా ప్రవర్తిస్తున్నాడు. ఇది
. డు. ఆటం బాంబులు కనిపెట్టారు. హైడ్రోజన బాంబులు కనిపెట్టారు. ఇంకా ఎన్నో
రు. వీటన్నింటి వలన కలిగిన ఫలితం ఏమిటి? ఇది భయ భ్రాంతులను గురి కావించు
గాని, శాంతి సుఖములనెంతమాత్రము అందించుట లేదు. ఈనాటి ప్రపంచములో య
చూచినా, ఏ విషయాన్ని చూచినా, ఏ వ్యక్తిని చూచినా భయము. భయము. బజారులో
ఒక Transistor చూస్తే దానిలో యే బాంబు వున్నదోననే భయము. ఈ విధముగా

6170186O7

ఆకర్షింపజేసే ప్రతివస్తువు భయాన్వితమైనది. మనకు యేది భయమును అందించదు, ఏది నిర్భయమును అందిస్తుంది అదే వైరాగ్యము. వైరాగ్యములోనే భయములేదు. వైరాగ్యములో ఎట్టి వాంఛలులేవు. అనగా యేమి? ఇల్లువాకిలి, ఆలుబిడ్డలు సంసారమంతా వదలిపెట్టి అరణ్యమునకు పోవటం వైరాగ్యం కానేరదు. వాంఛలను తగ్గించుకోవాలి. Less luggage, more comfort, make travel a pleasure. మన జీవితమనేది చాలా దీర్ఘప్రయాణము. ఇందులో వాంఛలను తగ్గించుకున్నప్పుడే మనలోని నిజమైన నిర్భయత్వము అభివృద్ధి అవుతుంది. మానవుడు నిర్భయుడు కావాలి. భయాన్వితమైన జీవితాన్ని గడపకూడదు. మానవుడు క్షణక్షణము భయాన్వితుడుగానే వుంటున్నాడు. ఈ భయం తొలగిపోవాలి.

ఈ భయాన్ని పోగొట్టి, ధైర్యాన్ని అందించి, నిర్భయాన్ని చేకూర్చునట్టిది ఒక్క దైవత్వం మాత్రమే. ఈ దైవత్వం ఎక్కడుంది అని యనేకమంది అనుకోవచ్చు. ఈ సృష్టి తత్వాన్ని, రహస్యాన్ని ఒక్క తూరి గుర్తించినప్పుడు భూమి ఏ రీతిగా తిరుగుతున్నది. సూర్యుని చుట్టూ తిరుగుతున్నది. ఈ తిరగటం వలన ఫలితం ఏమిటి? ఋతువులు సంభవించుచున్నవి. ఈ భూమి సూర్యుని చుట్టూ తిరగటం. కాలప్రమాణము ఎవరు నిర్ణయించారు. దీనికి ఎవరో ఒక సృష్టికర్త వుండాలికదా! దీనికి అనేక విధములైన వాదోపవాదములు బయలుదేరుతున్నాయి. ఒక చిన్న గింజ భూమిలో నాటినప్పుడు రెండుభాగములుగా చీలి అందులో ఒక మొక్క పుడుతున్నది. ఆ మొక్క వృక్షమై అందులో యనేక ఫలములు, ఆ ఫలముల లోపల మధురమైన సారమును చేరుస్తున్నది. దీనికి కారణం ఏమిటి? ఈ విత్తనము భూమిలో పెట్టినప్పుడు ఒక మొక్కగా రావటానికి కారణం ఏమి? అది మొక్క స్వభావమా? దీనికి ఆ స్వభావము అందించినవారెవరు? ఈ విధముగా మనము విచారణ చేసుకుంటూపోతే యిదంతా ప్రకృతి అని తేలుతుంది. ఈ ప్రకృతికి యీ శక్తినియిచ్చినవారెవరు? ఒక హంస పాలలో మూతి పెట్టిందట. అప్పుడు పాలువేరు నీరువేరు అయినాయట. ఏమిటయ్యా యిలాంటి చిత్రమైన శక్తి ఒకటుందా అని అడిగితే 'అయ్యా యీ పవిత్రమైన శక్తి భగవంతుడు ప్రసాదించినదికాదు. ఆ హంస నోటి మొదటి భాగములోపల ఒక ద్రావకం వుంటుంది. అది చేరేటప్పటికి పాలు నీరు వేరైపోతున్నాయి' అన్నాడట ఒక వైజ్ఞానికుడు. 'నిజమేనయ్యా అయితే యీ ద్రావకాన్ని ఆ హంస మూతి మొదటి భాగమున పెట్టినవారెవరు' ఇదే సృష్టిరహస్యము. భగవంతుడు యెన్నిరకముల రక్షణలను యీ జగత్తుకు అందిస్తున్నాడో. భగవంతుడు క్షణక్షణము మానవత్వాన్ని పోషించే నిమిత్తము అనేక రకములుగా రక్షణలందిస్తున్నాడు.

ఎవ్వనిచే జనించు జగమెవ్వని లోపల నుండు లీనమై
యెవ్వని యందుడిందు పరమేశ్వరుడెవ్వడు మూలకారణం
బెవ్వడనాది మధ్యలయుడెవ్వడు సర్వము తానయైనవా
డెవ్వడు వానినాత్మభవు నీశ్వరునే శరణంబు వేడెదన్.

భగవంతుడొక్కడే మూలము. అలాంటి తత్వాన్ని గుర్తించుకోలేని వ్యక్తులు యనేక విధములుగా మా ట్లాడటం వలన చదువును దుర్వినియోగం చేసుకొనే దుష్టులు గానే రూపొందుతున్నారు. సత్యాన్ని గుర్తించుకొని వర్తించినప్పుడే మానవత్వము సార్థకమవుతుంది. సత్యాన్ని విస్మరించి, అసత్యాన్ని పెంచుకొని, అనర్థాన్ని కొని తెచ్చుకొని జీవితాన్ని వ్యర్థము కావించుకోటం విద్యయొక్క విశిష్టత కానేరదు.

విద్యయొసగును వినయము. ఆవినయాన్ని మనము పోషించుకోవాలి. విజ్ఞానాన్ని మనము పోషించుకోవాలి. చదువుకోవాలి. చదువులేకపోతే జీవితం సాగదు. అయి తేయీ చదువును జీవితములో సార్థకము చేసుకోవాలి. మానవత్వంలో ఏకత్వాన్ని పెం చుకోవాలి. ఏకమత్యము తో జీవించాలి. ఏకమత్యమే మానవుని జీవితం. ఈనాడు ఏకమత్యం కోల్పోవటం చేతనే దేశమంతా భిన్నా భిన్నముగా రూపొందుతున్నది. భారతదేశము ఒక దేహ ముగా వుండేటువంటిది. కానీ యీ దేహమనే భారతదేశాన్ని ముక్కలు ముక్కలుగావించి యనే క వుపాంగములన్ని తీసివేయటంచేత యిది అంగవిహీనమైన దేశంగా తయారౌతున్నది. ఇది మానవుడు చేయవలసినది కాదు. చదువుల వలన అభివృద్ధి కావలసినట్టిది యిది కాదు. చదువులనగా ఏమిటి? చదువుల నుండి కొంతవరకు వివేక విజ్ఞానములు కావాలి. ఎంతవర కు సమాజములో మానవునికి సరైన రీతిలో వుపయోగపడే విగా వుంటుండాలి? ఇంటిలో తల్లి దండ్రులను, పెద్దలను గౌరవించాలి. వినయవిధేయతలతో మెలగాలి.

పురుషులు కొంతవరకు దారి తప్పిపోయినా కొంతవరకు దోషము లేదుగాని స్త్రీలు మాత్రము అతిజాగ్రత్తగా జీవితాన్ని గడపుతుంటూరావాలి. కారణమేమనగా స్త్రీలపైననే యీ జగత్తుయొక్క సంస్కృతి నిలుచుటకు వీలుగా వుంటుండాది. అనాదికాలము నుండి స్త్రీలే యీ సంస్కృతిని నిలబెడుతూవచ్చారు. మగవాళ్లు యెట్లా తిరుగుతున్నప్పటికి ఆడవాళ్లు యింటి యందుండి కాలమునకు తగిన ప్రార్థనలు, పూజలు చేసుకుంటూ, భయ భక్తులతో, వినయ మర్యాదలతో జీవిస్తూవచ్చారు. ఈ విధముగా రావటంచేతనే యీనాటికి కూడ చెక్కు చెదరక, కట్టుకదలక యీ సంస్కృతి నిలచిపోయింది. కానీ యీనాడు విద్యలు అధికం కావ టంచేత విజ్ఞానము శిథిలమై, వివేకము శూన్యమై తాము ఆచరించవలసిన కర్మలు సక్రమరీతి లో ఆచరించటంలేదు. ఇది సరైనది కాదు. ధనము సంపాదించవచ్చును. గుణమును సంపా దించగలమా? గుణము సంపాదించినప్పుడే నిజమైన ధనమును సంపాదించినట్లు భావించు కోవాలి. Money comes and goes. Morality comes and grows. దీనిని లక్ష్యమునం దుంచుకోవాలి.

నీతినిజాయతీలు వుండినప్పుడే దైవానికి ప్రీతి కలుగుతుంది. నీతి

617018609

నిజాయితీలు లేని మానవునిపైన దైవముకూడ ప్రీతినొందడు. మనము పదిమందిని ప్రేమించినప్పుడే పదిమంది మనలను ప్రేమిస్తారు. మనము పదిమందిని ప్రేమించినప్పుడు ప్రజలంతా మనలను ప్రేమిస్తారు. ప్రజలను యెవరు ప్రేమిస్తారో వారిని పరమాత్ముడు ప్రేమిస్తాడు. కనుక యీ ప్రేమ తత్వములోనే సర్వము వున్నదనే సత్యాన్ని గుర్తించి, ప్రేమతో యెవరియందును ద్వేషము లేకుండ 'అద్వేష్టా సర్వభూతానాం' అని వినయ విధేయతతో వుండాలి. జీవితానికి గౌరవము కావాలి. మానవులుగా పుట్టి చదువులు చదివి, జీవితాన్ని బజారుపాలు చేసినప్పుడు మానవత్వానికింక విశిష్టత యెక్కడుండి. పశుపక్షి మృగాదులెట్టైనా కొన్ని సమయములలో పెడదారి తప్పి నడుచుకున్నవేమో కాని మిగతా సమయములలో పెడ అవిస్క్రమమైన మార్గాన్ని అనుసరిస్తూనే వున్నాయి. కాని మానవునకీనాడు అలాంటి సక్రమ మార్గము యెక్కడైననూ కన్పించటంలేదు. అందులో చదువుకున్నవారు మితిమీరిన స్వేచ్ఛనభివృద్ధి పరచుకొని బజారుల వెంట తిరగటానికి ప్రయత్నిస్తున్నారు. ఇది మానవులు చేయవలసినది కాదు. దీనివలననే యీనాడు ప్రపంచములో అన్యాయము, అధర్మము, అసత్యము, అనాచారము ప్రబలి దేశము అనేక విధములుగా కుళ్లిపోవుచున్నది. కుమిలి, కూలి, కాలిపోవుచున్నది. దీనిని సరైన రీతిలో సంరక్షించుటకు నేటి బాలబాలికలే సరైనవారు. వారు పవిత్రమార్గముల చేత, దివ్యభావముల చేత, సంకల్పముల చేత యీ సంస్కృతిని సంరక్షించటానికి తగిన కంకణము కట్టుకొని విద్యతో వినయము, దైవభక్తిని పెంపొందించుకోటానికి ప్రయత్నంచేస్తుండాలి. దైవభక్తిలేక నీతినిజాయితీలు లేవు. నీతిమార్గము, ధర్మమార్గము, ఆధ్యాత్మిక మార్గమే మానవునికి ప్రధానప్రాణము. ఈ ఆధ్యాత్మికము కోల్పోవటంచేతనే నీతి అనేది నిర్మూలమైపోతున్నది. నీతి, ఆధ్యాత్మికము నిర్మూలమైనప్పుడే సత్యము చౌకబారుతుంది. మనము యీనాడు బజారులో దొరికే చౌకబారు పుస్తకములనే చదువుతున్నాము. కాని నీతి నిజాయితీలు బోధించే యే రామాయణమో, భారతమో, భాగవతమో, ఉపనిషత్తో, బైబిలో, ఖురానో చదవటంలేదు. మహనీయుల గ్రంథాలను యేమాత్రము చదవటంలేదు. దీనికి కారణం యేమిటి? జీవితము dry గా వుంటుండాది కారణం? తాను artificial గా వుంటున్నాడుగాని heart కలిగిన మనిషిగా వుండటంలేదు. నేడు చేసింది రేపటికి ఫలితరూపంలో వస్తుంది. ఈ ఫలితము సరిగా వున్నప్పుడే నా భవిష్యత్తు బాగుపడుతుందనే సత్యాన్ని గుర్తించుకోవాలి.

ఈనాడు లోక అశాంతికి మూలకారణం మీకందరికి తెలుసు. అనేక విధములుగా నేనుకూడా చెప్తూనే వుంటున్నాను. వృద్ధులైనవారు 'నా గతంలో యెంతో ఆనందంగా హాయిగా, ఎన్నో సౌఖ్యాలు అనుభవించాను. ఈ వర్తమానంలో ఎన్నో దుఃఖాలు, భయాలు, ఆందోళనలు అనుభవిస్తున్నాను' అని నిరంతరము గతాన్ని తలచుకుంటూ కాలమును

వ్యర్థముగావించుకుంటున్నారు. యువకులైనవారు భవిష్యత్తు చింతించుచున్నారు. ఇది ప్యాస్ అయిన తరువాత, ఈ ఉద్యోగము చిక్కిన తరువాత, ఈ దేశము వెళ్లిన తరువాత, పెళ్లైన తరువాత ఈ రకంగా ఆ రకంగా వుంటానని గాలిమేడలు కట్టుకుంటున్నారు. వృద్ధులు గతాన్ని యువకులు భవిష్యత్తును చింతిస్తూ యిద్దరు చెరి వర్తమానాన్ని మరచిపోతున్నారు. దానివలననే యిన్ని కష్టాలు ప్రారంభమవుతున్నాయి. మన గతముగాని, మన భవిష్యత్తుగాని వర్తమానంలో వుంటుండాలి అని చక్కగా గుర్తించాలి. Present is not ordinary present, this is omnipresent. దీనినే లక్ష్యములో పెట్టుకోవాలి.

ఏదో యిప్పటికిప్పుడు గడచిపోతే చాలని భావించరాదు. ఆగడిపే కాలము పవిత్రమైనట్టిదిగా, విలువైనట్టిదిగా, దివ్యమైనట్టిదిగా, భవ్యమైనట్టిదిగా, సార్థకమైనట్టిదిగా గడపాలి. పూర్వము వేసిన పంటునే యీనాడు భుజిస్తున్నాము. రేపు వచ్చే పంటను మరునాడు భుజిస్తాము. పూర్వము వేసిన విత్తనమే యీనాడు మొక్కగా వుంటుంది. ఈనాడు మొక్కలో వచ్చేవే రేపటి ఫలములు. భవిష్యత్తు యొక్క ఫలముగాని, గతము యొక్క ఫలము గాని వర్తమానములోనే వుంటుండాది. తిన్నదే త్రేపు వస్తుంది గాని తినబోయేది త్రేపురాదు కదా. మనము యీనాడు అనుభవించేదంతా గతము యొక్క ఫలితమే. ఈనాడు మనము చెప్తున్నదంతా భవిష్యత్తుకు మార్గమే. భవిష్యత్తుకు రాజబాట వర్తమానమే. బాలబాలికలందరు కూడ భవిష్యత్తుకు రాజబాట వేయాలి.

మన అధ్యాపకులంతా ఆదర్శమూర్తులుగా తయారుకావాలి. ఆదర్శ మూర్తులైన అధ్యాపకులు రాజబాటను నిర్మించగలిగే విద్యార్థులు యీనాడు లేకపోవటం చేతనే భారత దేశము అధ్యాత్మిక దేశముగా, కర్మ భూమిగా వుండి కూడను, త్యాగ భూమిగా వుండి కూడను నేటి విద్యల ఫలితముగా భోగభూమిగా మారుతున్నది. అదే మనకు వచ్చిన రోగము. ఏనాడు భోగాన్ని కోరుదుమో ఆనాడు రోగము వెంటునే ప్రతిబింబముగా వుంటుంది. ఏనాడు కర్మను త్యాగముగా ఆచరిస్తామో ఆనాడు యోగము ప్రతిబింబముగా వస్తుంది. 'త్యాగేనైకే అమృతత్వమానసుః'. ఈ త్యాగాన్ని కొంతవరకును పూని, సమాజసేవలో పాల్గొని, తల్లిదండ్రులను గౌరవించి, వారిని ప్రసన్నులగావించి, వారికి ఆత్మతృప్తి కలిగించటానికి ప్రయత్నించాలి. విద్యార్థినులారా! మీ blood, మీ food, మీ head మీ parents gift. దానిని మీరు మరువకూడదు. వీటి ద్వారా తల్లిదండ్రులను సంతృప్తులను చేయలేకపోతే ఈ head ఎందుకు. ఈ blood ఎందుకు, ఈ food ఎందుకు? వారిచ్చిన blood ను సార్థకం గావించుకోవాలి. Head ను పవిత్రంగావించుకోవాలి. Food ను సేవలలో అంకితంగావించాలి.

శరీరశక్తి, మానసిక బలము, వాగ్రూపమైన దీక్ష మనము యేనాడు పూనుదుమో అదియే త్రిపుటి. శారీరక, మానసిక, ఆధ్యాత్మిక శక్తులు యీ మూడింటిని యేకత్వం గావించాలి. ఈ ఏకత్వమే దివ్యత్వాన్ని మనకందిస్తుంది. దివ్యత్వం యెక్కడనో లేదు. మన చుట్టూవున్న గాలి, యేవిధముగా కంటికి కనుపించకుండా వుంటుండాదో అదే రీతిగా దైవత్వము మన చుట్టూ వుండినప్పటికినీ In you, with you, above you, below you, around you యెక్కడ చూచినా వుండినప్పటికి నీకు కనిపించకుండా పోతుంది కారణం యేమిటి? దానిని చూచే నేత్రాలను నీవు అభివృద్ధి పరచుకోలేదు. ఏదో బాహ్యమైన వస్తువుల వెంట, సృష్టి వెంట పరుగెత్తుతున్నారే గాని సృష్టికర్త వెంట పరుగెత్తటానికి ప్రయత్నించటంలేదు. సర్వమును సృష్టించిన భగవంతుని ఆశించటానికి నీవు వెనుకంజ వేస్తున్నావు. అల్పమైన, స్వల్పమైన యీ సృష్టి వెంట పరుగులెత్తుతున్నావు. ఎండ మావుల జూచి మృగములు జలమని భావించి వాటి వెంట పరుగెత్తి, నీరు చిక్కక దాహము తీరక, నిరాశ నిస్పృహలను గురై కట్టకడపటికి ప్రాణము వీడుతున్నాయి. అదే రీతిగనే మనము యీ వస్తువాహనముల వెంట, భౌతిక సుఖముల వెంట, లౌకిక ఆవేశముల వెంట తిరిగి తిరిగినా తుదకు అవి శాశ్వత ఆనందాన్ని చేకూర్చలేకుండా, సరైన సుఖాన్ని అందించకుండా పోవటంచేత కడపటికి మనం కూడ మృగముల వలె, నిరాశ నిస్పృహలతో జీవితాన్ని కోల్పోతున్నాము. ఇది మానవత్వపు యొక్క విశిష్టత కానేరదు. మా-న-వ. మా అనగా అజ్ఞానము. న అనగా లేకుండా. వ-అనగా వర్తించటం. అజ్ఞానము లేకుండా వర్తించటమే మానవత్వపు విశిష్టత అనే సత్యాన్ని గుర్తించి వర్తించినప్పుడే యీ విద్యయొక్క సార్థకత. ఈ సత్యాన్ని గుర్తించాలని నేను ఆశిస్తున్నాను.

విద్యలతోబాటు దైవతత్వాన్ని కొంతవరకు సమ్మిళితం గావించుకోవాలి. శారీరక సంబంధమైన విషయాన్ని గ్రహించేటప్పుడు వృక్షశాస్త్రాన్ని చక్కగా గుర్తించుకోవాలి. ఈ దేహమే ఒక వృక్షము వంటిది. బంధుమిత్రులే కొమ్మలు రెమ్మల వంటివారు. భావములే పుష్పముల వంటివి. మనోఫలమే వృక్షము యొక్క ఫలము వంటిది. ఫలము లోపల తీయని రసమే గుణము. వృక్షమునకాధారమైన వేళ్లు confidence. క్రింద ఆధారమైన roots పైన fruits లేకుంటే జీవితమనేది firewood. Character అనే దాన్ని ఫలరూపముగా సంపాదించుకోవాలి. Self confidence నీ roots గా వుంటుండాలి.

where there is confidence there is Love
where there is Love there is Peace
where there is Peace there is Truth
where there is Truth there is Bliss
where there is Bliss there is GOD.

కనుక ఆ confidence అనేది లేకపోతే యే చిన్నదాన్నైనా సాధించలేము.

విద్యార్థినులారా! మొట్టమొదట మీ పంచేంద్రియములను చక్కగా control చేసుకోండి.

See no evil, hear no evil
Think no evil, do no evil
Talk no evil.
See what is good, hear what is good.
Think what is good, do what is good.
Talk what is good
This is the way to GOD.

ఈ సత్యాన్ని తెలుసుకోటానికి తగిన ప్రయత్నం చేయాలి. ఎప్పుడు చూచినా చెడ్డ చూపులే. అవి కాకి చూపులు. కాకికి ఎన్ని పదార్థములు వున్నప్పటికి కుళ్ళిపోయినవానినే చూస్తూవుంటుందట. ఆ కాకి అయినా కావు కావు ఓ భగవంతుడా నన్ను రక్షించు అని అరుస్తుందట. కాని మానవుడు అది కూడ అనటం లేదు. కాకిని అల్పజీవిగా మనం భావించినప్పటికిని దానికి కొంత త్యాగబుద్ధి వుంటుండాది. విశాలమైన సమాజ భావము వుంటుండాది. తనకెక్కడైనా పట్టెడు మెతుకులు కనిపిస్తే చిక్కిందికదా అని చక్కగ మెక్కక పదికాకులను పిలుస్తుంది. వాటితో కలసి ఆరగిస్తుంది. చీమ ఎక్కడైనా ఒక మధుర పదార్థం చిక్కిందంటే చక్కగా తిని పొట్ట నింపుకోదు. పుట్టలోకి పోయి అన్ని చీమలను పిలుచుకొని వాటితో కలసి ఆ మధుర రసాన్ని ఆరగిస్తుంది. ఈ నాడు చీమలలోను, కాకులలోను సమభావం వుంటుండాది. అందుకే త్యాగరాజు 'చీమలో బ్రహ్మలో శివకేశవాదులలో' అని గానం చేస్తూ చీమ యందును బ్రహ్మయందును సమత్వమైన బ్రహ్మతత్వము వున్నదనే సత్యాన్ని ప్రబోధిస్తూ వచ్చాడు.

ఈ నాడు మనము ధ్యానములో కూర్చుంటాము. ఎవరిని ధ్యానం చేస్తున్నామో, దేనిని ధ్యానం చేస్తున్నామో తెలియదు. ధ్యానంలో కూర్చున్నప్పుడే వంటింట్లో కూర అంతా జ్ఞాపకం వస్తుంటాయి. మన భారతీయ పద్ధతిలో పూజామందిరమునకు వంటగదికి సంబంధము వుంటుంది. అయితే దీని అంతరార్థము గుర్తించాలి. our food body. ధ్యానమే food for head అని గుర్తించుకోవాలి. తెలివితేటలను పెంచేది ధ్యానము. దేహాన్ని పెంచేది food. దేహము మాత్రము పెరిగి పెద్ద పకోడా మాదిరి తయారై బుద్ధి లేకపోతే mental hospital లో Reservation చేయవలసి వస్తుంది. బుద్ధిని పెంచేదే ధ్యానము. తెలివిని పెంచేదే ధ్యానము. కనుక జపము, ధ్యానము, యోగము

యజ్ఞము, భజన యిత్యాదులన్నియు పవిత్ర హృదయాన్ని విశాల పరిచేవి. వీనిని మనము అలక్ష్యము చేయరాదు. ఏదో భజన చేస్తున్నాము లే అని అలక్ష్యముగా వుండరాదు. హాస్యాస్పదమునను చోటివ్వరాదు. పవిత్రమైన హృదయములో మను వినటానికి యింపుగా లేకపోయినా, ఆ రాగమునైనా, ఆ భావమునైనా, ఆ తాళమునైనా కొంతవరకు చింతించటానికి తగిన ప్రయత్నము చేయండి. మతములలో యిసుమాత్రము బేధము లేదు. అన్ని మతములు ఒకటే. దైవాన్ని వెదుక గోరే వారు మతులలో వెదుకుగాని మతములలో వెతుకుతే ప్రయోజనము లేదు. మతిలో వెతకండి. ప్రతి మతము కొన్ని పద్ధతులను, కొన్ని నియమములను అనుసరిస్తూ వస్తుంది. కాని భగవంతుడు నియమాతీతుడు. భావాతీతుడు. దేనికే మాత్రమూ కట్టుబడడు. కనుక ఏ మతమున్నూ స్వతంత్రమైనట్టిది కాదు. కొన్ని హద్దులలో వుండి కొన్ని క్రమశిక్షణలను మాత్రమే అనుసరిస్తుంటాది. ఈ హద్దులు, క్రమశిక్షణలు మానవునికి మాత్రమే అవసరము. దైవత్వానికి లేదు. కనుకనే నియమమనేది వుండాలి మానవునకు. దైవత్వానికి నియమం లేదు. నాది హిందూ మతము, నాది క్రిష్టియన్ మతము అనుకుంటే మతములో లేదు దైవత్వము. నీ మతిలోనే వుంటుందాది. నీ మతిని నీవు చక్కగా పరిశీలన చేసుకున్నప్పుడు, విశాలం గావించుకున్నప్పుడు మతములంతా ఒక్కటిగానే చేరిపోతాయి.

మతములన్నియు కూడి మంచినే బోధించె
తెలిసి మెలగవలయు తెలివితోడ
మతులు మంచిదైన మతమేది చెడ్డది.
వినుడు భారతీయ వీరసుతుడ.

మీరు మతులు మంచివిగా చేసుకోవాలిగాని, మతాన్ని మంచిగా మార్చటానికి మీ తరం కాదు. ప్రయోజనము లేదు. కాలము వ్యర్థము.

మన కాలము వ్యర్థము చేయకుండా, పూర్ణ హృదయులై, పవిత్ర భావముతో సమాజసేవలు చేసుకొని పెద్దలను గౌరవించుకుంటూ, తల్లిని ప్రేమించుకుంటూ సమాజములో పల మన శాంతిని పోషించుకుంటూ రావాలి. మనది మానవజాతి. జాతి అంతా ఒక్కటే. రంగులు వేరు కావచ్చును. భావములు వేరు కావచ్చును. భాషలు రూపములు వేరు కావచ్చును. కాని అన్ని ఒక జాతికి, ఒక కుటుంబానికి చెందినవి. ఈ మానవ జాతి అనే కుటుంబమునకు తండ్రి ఎవరు? అతడే దైవము. ఆ తండ్రిని మాత్రము విస్మరించరాదు. తండ్రిని విశ్వసిస్తూ జగత్తనే కుటుంబములో సరైన కర్తవ్యాన్ని నిర్వర్తించటమే మానవుని విద్యయొక్క ప్రధానమైన లక్షణము.

ఆశయము, కౌలకము, గమ్యము. యిలాంటి గమ్యాన్ని చేరటానికి తగినకృషి చెయ్యాలి.

విద్యార్థినులారా! ఈనాటి బయటి ప్రపంచపు విషయము మీకు తెలియనిది కాదు. కానీ దానికి విరుద్ధముగా యీకళాశాలయందు చేరిన విద్యార్థినులు ఆదర్శమూర్తులుగా తయారైనప్పుడు బయట ఎదుర్కొంటున్న అనాచార, అక్రమ, అన్యాయాలను నిర్మూలించటానికి వీలవుతుంది. మీరు దీక్షను పూనాలి. దేశాన్ని బాగుపరచాలి.

ఇది నా మాతృదేశము
ఇది నా ప్రియ మాతృభాష
ఇది నా మత మంచు
ఎదగొట్టి నుడవ వేరని
బతికిన పీనుగా కండు వసుధను కలడా!

కనుక మనం బ్రతికి పీనుగుల మాదిరి కాకూడదు. చచ్చినా జీవుల మాదిరి తయారు కావాలి. అలాంటి సత్యసాన్నిధ్యాన్ని సాధించాలి. అలాంటి పవిత్రమైన శీలాన్ని పెంచుకోవాలి. శీలమే లేకపోతే మానవుడు కానే కాదు. దానిని మాత్రం పెంచుకోవాలి. ప్రాణం పోయినా సరే మంచి పేరును తెచ్చుకోవాలి. కాకి కావు కావుమంటుంది. కోకిల గానం చేస్తుంది. కోకిల మనకు కిరీటం పెట్టలేదు. కాకి మన సొత్తు కాజేయలేదు. నోరు మంచిదైతే పేరు మంచిదౌతుంది. కనుక మనం నోరు మంచిగా పెట్టుకోవాలి. మంచి మాటలతో జీవించాలి. అప్పుడే మన విద్యా సంస్థయందు శక్తిసామర్థ్యములు కల విద్యార్థినులు అభివృద్ధి కాగలరు. ఇది దేశానికి యెంతో అవసరము.

మన కళాశాలలో చేరినందుకు ఏ ఒకటి రెండైనను మీరు ఆచరించటానికి ప్రయత్నిస్తే అంతే చాలు. లోకులు కాకులు. ఎన్ని రకములో అనుకోవచ్చు. సత్యసాయి కాలేజీలో భక్తులుగా తయారు చేస్తారు. సాధువులుగా తయారు చేస్తారు అని అనుకోవచ్చు. కాని యిలాంటి సాధువులు కావాలంటే, యిలాంటి సన్యాసులు కావాలంటే, యిలాంటి పవిత్రులు కావాలంటే సులభముగా చిక్కేటువంటి వారు కాదు! 'ఊరక రారు మహాత్ములు' అన్నారు భాగవతములో. కనుక మహనీయుల తత్త్వం ఊరక లభిస్తుందా. జన్మాంతర సుకృతం కూడా వుండాలి. కాకులు అరిస్తే కోకిల తన పాటను ఆపివేస్తుందా, మానివేయదు కదా. కనుక కోకిల పాటలు గట్టిగా పాడుతుంటే కాకుల కూతలు నిలచిపోతాయి. కనుక మనము లోకానికి వెఱువనక్కర లేదు. లోకము నకై వెఱువక మీరు లోకేశుని సేవించండి. దివ్య తత్త్వాన్ని పూనాలి. అన్నింటికి ఆధారం భగవంతుడే. ఆధేయము భగవంతుడే. సాధ్యమూ భగవంతుడే. సాధన భగవంతుడే.

617018615

కన్నీరు తప్పించు, కన్నీరు తెప్పించు
చిన్మయ మూర్తి ఓ చిన్ని రామా
యోగి భోగిగ జేయు భోగి జోగిగ
జేయు భాగవతాళిని బాలరామ

దేవుడా దేవుడా అని దేవుని కోసం యేడ్చే కన్నీరు తెప్పిస్తాడు. లోకం కోసం యేడ్చే కన్నీరు తప్పిస్తాడు. ఈ నాడు లోకంలో శ్రీమంతులెంతో వుంటున్నారు. వాళ్ళకున్న భోగమంతా యిదుపే. నిద్రపోతే మా డబ్బంతా యెక్కడ పోతుందో, ఏ దొంగ యెత్తుకుపోతారో యేమిటో, గవర్నమెంటు రైడ్ చేస్తుందో యేమిటోనని యీ భయముతో వారు జీవితాన్ని గడుపుతూ వుంటారు. సరిగా నిద్రకూడ రాదు. ఈ శ్రీమంతుల తత్త్వమంతా యింతే. భోగము కాదది. ఒక రోగమే. దివ్యత్వాన్ని చింతించే దానిలో యోగిగ చేస్తాడు. త్యాగిగా మారిపోతాడు. ఏ బాధలు, చింతలు వుండవు. ఆ దివ్యమైన ప్రశాంతి అందరకు లభిస్తుందా.

కాని మీరు విద్యలు నేర్వవలసిందే. నేను కాదని చెప్పటంలేదు. విద్యలు చదువవలసిందే. ప్రపంచము యొక్క విషయము తెలుసుకోవలసిందే. ప్రపంచజ్ఞానం కూడా మానవునికి వుంటుండాలి. ప్రపంచ జ్ఞానం లేకపోతే మానవుడు జీవించటానికి వీలుకాదు. దానితో బాటు యీ దివ్యమైన భావాన్ని కూడ మనం చూడాలి. కారణమేమంటే అంతర్బహిశ్చ తత్సర్వం వ్యాప్యనారాయణః లోపల వెలుపల వుంటున్నాడు భగవంతుడు. బయటి తత్త్వాన్ని విద్యతో కనుక్కొని, లోపలి తత్త్వాన్ని శక్తితో కనుక్కొని రెండింటియొక్క యేకత్వాన్ని అందుకోవాలి. ఒక చేతిలో నీరు వుంది. ఒక చేతిలో చక్కెర వుంది. నీరు నీరుగా చక్కెర చక్కెరగా తినటానికి వీలుకాదు. ఈ చెక్కెరను నీటిని రెండును కలిపి పానకముగా తయారు చేసుకుంటే మనం త్రాగవచ్చు. కనుక

ఇహమును సుఖింప హేమతారకవిద్య
పరమున సుఖింప బ్రహ్మవిద్య

ఈ రెండు విద్యలయొక్క ఆత్మ తత్త్వాన్ని గ్రహించినప్పుడే నిజమైన విద్యార్థి కాగలడు. నిజమైన జీవితాన్ని గడపగలడు. ఇదే ఆదర్శమైన జీవితము. కనుక మీరందరు యింతకాలము యీ కళాశాలలో వున్నందుకు యేకించిత్తైనా, ఒకటి రెండైనా ఆచరించటానికి ప్రయత్నించి, యితరులకు ఆదర్శవంతమైన మూర్తులుగా తయారు కావాలని నేను ఆశిస్తూ, ఆశీర్వదిస్తూ నా ప్రసంగాన్ని విరమిస్తున్నాను.